# SECOND TERM SUMMATIVE ASSESSMENT

## (OCT '2010 – MAR '2011) MARCH 2011

## SAMPLE QUESTION PAPER

## CLASS — IX

## SUBJECT —TELUGU

TIME: 3 Hrs.　　　　　　　　Max. Marks : 80

---

భాగం ' ఎ '

**1.** కింది గద్యాంశాన్ని చదివి, ప్రశ్నల దిగువ ఇవ్వబడిన సమాధానాల్లో సరియైన దానిని ఎన్నుకొని రాయండి. **5 x 2 = 10**

వీరభద్రారెడ్డికి అంకితంగా కాశీఖండం రచించిన శ్రీనాథుడు పోతనకు సమకాలికుడు. శ్రీనాథుడు కాశీఖండం, భీమఖండం అనేక పురాణాలను తెనిగించినా, వానిని స్వతంత్రించి ప్రబంధాలవలె తెనిగించాడు. భీమఖండం, గోదావరి తీరదేశ దివ్యవైభవ వర్ణనాగ్రంధమని చెప్పవచ్చును. కాశీఖండం ప్రౌఢాంధ్ర కవితాపరిజ్ఞానానికి చదువదగిన ప్రబంధం. శివరాత్రి మహాత్యం అనే గ్రంథాన్ని కూడా శ్రీనాథుడే రచించాడు. శ్రీనాథునకు ప్రౌఢకవితాపాకం మీద ప్రీతి ఎక్కువ. ఆయన హరవిలాసం రచించి అనబతిప్పయ్య సెట్టికి అంకితమిచ్చారు. కవిసార్వభౌముడుగా ప్రసిద్ధిచెందిన శ్రీనాథుడు 15 వ శతాబ్దికి చెందినవాడు.

ప్రశ్నలు:-

**i.** శ్రీనాథుడు రచించిన గ్రంథాలు.

అ) కాశీఖండం, రామాయణం　　ఆ) రామాయణం, భీమఖండం
ఇ) భీమఖండం, కాశీఖండం　　ఈ) భాగవతం, భీమఖండం.

**ii.** శ్రీనాథుడు ఎవరి సమకాలికుడు?

అ) పోతన　　ఆ) తిక్కన
ఇ) నన్నయ　　ఈ) ఎర్రన

**iii.** శ్రీనాథుడు తన హరవిలాస కావ్యాన్ని ఎవరికి అంకితమిచ్చారు.

అ) వీరభద్రారెడ్డికి ఆ) అనబతిప్పయ్య సెట్టికి
ఇ) రాజరాజనరేంద్రునికి ఈ) పోతనకి

**iv.** శ్రీనాథునికి గల బిరుదు.

అ) సహాజకవి ఆ) కవిబ్రహ్మ
ఇ) ప్రబంధ పరమేశ్వరుడు ఈ) కవిసార్వభౌముడు.

**v.** భీమఖండం _ _ _ _ వర్ణించే గ్రంథం

అ) గోదావరి తీరదేశ దివ్యవైభవాన్ని ఆ) ప్రకృతిని
ఇ) శివరాత్రిమహాత్మ్యాన్ని ఈ) కృష్ణానది తీరదేశ దివ్యవైభవాన్ని

భాగం ' బి '

**2.** ఈ కింద సూచించిన పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి. **1 x 8 = 8**

హైదురాబాదులో చదువుకుంటున్న సుజాత సి.బి.యస్.ఇ.
లో ప్రవేశపెట్టిన గ్రేడింగ్ విధానంలోని మంచి చెడులను
వివరిస్తూ శ్రీకాకుళంలో ఉన్న రాధికకు రాసినట్లుగా లేఖ.

**3.** ఈ కింది వాటిలో ఏదేని ఒక దానిని గురించి సుమారు రెండు వందల పదాలలో వ్యాసం రాయండి. **1 x 10 = 10**

**i.** విద్యార్థులు – రాజకీయాలు.
**ii.** జాతీయ సమైక్యత
**iii.** క్రీడలు – ప్రాముఖ్యత.

భాగం ' సి '

**4 .** సూత్రము కింద ఇవ్వబడిన, ప్రశ్నల దిగువ జవాబులలో సరియైనది ఎన్నుకొని రాయండి. **4 x 1 = 4**

సూత్రము – "ఇ ఉ ఋ లకు అసవర్ణములైన అచ్చులు పరమగునపుడు
క్రమముగా య వ ర లు ఆదేశమగును."

**i.** ఈ సూత్రం ఏ సంధికి సంబంధించినది?

అ) గుణసంధి　　ఆ) వృద్ధి సంధి
ఇ) సవర్ణదీర్ఘ సంధి　　ఈ) యణాదేశ సంధి

**ii.** య వ ర లకు సంస్కృతమున పేరేమిటి?

అ) సవర్ణములు　　ఆ) గుణములు
ఇ) యణ్ణులు　　ఈ) వృద్ధులు

**iii.** ఈ సూత్రానికి ఉదాహరణ

అ) పిత్రాజ్ఞ　　ఆ) పితౄణము
ఇ) మహర్షి　　ఈ) శతావధానం

**iv .** ఆదేశం అనగా

అ) మిత్రునివలె వచ్చి చేరుట　　ఆ) బహుళముగా వచ్చి చేరుట
ఇ) శత్రువువలె వచ్చి చేరుట　　ఈ) మూడూ కాదు.

**5.** కింది పదాలకు సరియైన పర్యాయ పదాలను ఎన్నుకొని రాయండి. **2 x 1 = 2**

**i.** కొంగ – రెండు పర్యాయపదాలు

అ) కాకి, కాకము　　ఆ) నెమలి, బకము
ఇ) కొక్కెర, బకము　　ఈ) కప్ప, మండూకం

**ii.** ఇందిర – రెండు పర్యాయ పదాలు

అ) జానకి, సీత　　ఆ) పత్ని, ఆలు
ఇ) శచి, పులోమజ　　ఈ) లక్ష్మి, రమ

**6.** కింది ప్రకృతికి వికృతి, వికృతికి ప్రకృతి సరియైనది ఎన్నుకొని రాయండి. **4 x ½ = 2**

**i.** 'రతనము'

అ) రచన　　ఆ) రాత్రి
ఇ) రత్నము　　ఈ) రాట్నము

ii . 'పక్షము' –

అ) ప్రక్క　　ఆ) పక్షి
ఇ) వైపు　　ఈ) రెక్క

iii. 'తీరము' –

అ) తూర్పు　　ఆ) తిట్టు
ఇ) తిరుగు　　ఈ) దరి

iv. 'వంగడము' –

అ) వంట　　ఆ) వంశము
ఇ) వంకాయ　　ఈ) వందనము

**7.** కింది పదాలకు సరియైన వ్యతిరేక పదాలను ఎన్నుకొని రాయండి. **4 x ½ = 2**

**i.** అమృతం

అ) నెయ్యి　　ఆ) నీరు
ఇ) విషం　　ఈ) తైలం

**ii.** సుమతి

అ) కుమతి　　ఆ) సతీ
ఇ) కుమారి　　ఈ) మనుస్మృతి

**iii.** ఉత్తములు

అ) ప్రథములు　　ఆ) అధములు
ఇ) మధ్యములు　　ఈ) శ్రేష్టులు

**iv.** శిష్యుడు

అ) తండ్రి　　ఆ) శివుడు
ఇ) సన్యాసి　　ఈ) గురువు

**8.** ఈ కింది జాతీయాలలో రెండింటికి అర్థాలు రాసి సొంత వాక్యాలలో ఉపయోగించండి. **2 x 2 = 4**

**i.** శ్రీకారం చుట్టడం
**ii.** ఉడతాభక్తి
**iii.** కత్తి మీద సాము
**iv.** భగీరథ ప్రయత్నం

**9.** ఈ కింది సామెతలలో మూడింటికి అర్థాలు రాయండి. **3 x 1 = 3**

**i.** కాకి పిల్ల కాకికి ముద్దు.
**ii.** అందని ద్రాక్షపళ్ళు పుల్లన.
**iii.** కుక్కతోక వంకర
**iv.** నిండుకుండ తొణకదు.
**v.** పొరుగింటి పుల్లకూర రుచి.
**vi.** అభ్యాసం కూసువిద్య.

భాగం – ' డి '

**10.** కింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి. **1 x 4 = 4**

**i.** శైలీకరణం అంటే ఏమిటి ?
**ii.** తుమ్మ చెట్టు ఉపయోగాలను వివరంగా రాయండి?

**11.** కింది వానిలో ఒక ప్రశ్నకు క్లుప్తంగా జవాబు రాయండి. **1 x 2 = 2**

**i.** కొంగ నదీ తీరంలో ఎండ్రితో ఏమని చెప్పింది ?
**ii.** శ్రీశ్రీ విద్యాభ్యాసం ఎలా సాగింది ?

**12.** కింది వానిలో రెండింటికి అర్థ సందర్భాలు రాయండి. **2 x 3 = 6**

**i.** సకల దోషంబులకు మూలంబైన లోభంబు విసర్జించవలయు
**ii.** ఇప్పటికీ నేను జీవిస్తున్న తమిళనాడులో నేనొక ప్రవాసాంధ్రుణ్ణే
**iii.** ప్రాచీన కాలంలో భాషా రచన అంటే సాహిత్య రచనే
**iv.** తాతల అనుభవాలు మనవలకేం తెలుస్తాయి ?

**13.** కింది పద్యాలలో ఒక దానికి ప్రతిపదార్థం రాయండి. **1x 8 = 8**

**i.** తేలిక గడ్డి పోచలను దెచ్చి, రచించెదవీవు తూఁగుటు
య్యేల గృహంబు, మానవుల కేరికి సాధ్యము గాదు, దానిలో
జాలరు, లందులో జిలుఁగు శయ్యలు నంతి పురంబు లొప్పగా
మేలు భళీ! పులుంగు టెకి మీడవురా గిజిగాడ! నీడజా!

**ii.** జిలుగుం బంగరు రంగుల గులుకు మేల్చిన్నారి పూగుత్తి సొ
మ్ములు గీలించిన తుమ్మ కొమ్మలకు, నీవు న్నీ సతీరత్నమూ
యెలగీమున్ దగిలించి రేఁబవలు హాయిందూగరా గాడ్పు బి
డ్డలు మీ కూడిగ మాచరింప, గిజిగాడా నీకు దీర్ఘాయువౌ!

**14.** కింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి. **1 X 4 = 4**

**i.** ఉత్సవాలు నిర్విఘ్నంగా జరిగితే ఏవేవి నిజమని నమ్ముతానని కవి చెప్పున్నాడు ?
**ii.** దరిద్రుడు బూడిదలో రాసుకున్న మాటలు ఏమిటి ?

**15.** కింది వానిలో రెండింటికి సందర్భ వ్యాఖ్యలు రాయండి. **2 X 3 = 6**

**i.** మేఘ డంబుధికి పోయి జలంబుల దెచ్చి యీయడే
**ii.** ఆశ పుట్టి మనుజుడారీతి చెడిపోవు
**iii.** ప్రభాత విపంచిక పలికిస్తారా ?
**iv.** ఇట్టిదె నీ దయారసం బెంచి చూడ

**16.** కింది వానిలో ఒక ప్రశ్నకు వ్యాస రూప సమాధానం రాయండి. **1 X 5 = 5**

**i.** అబుల్ కలాం " ఆజాద్ " ఎలా అయ్యాడు ?
**ii.** వరలక్ష్మమ్మ విద్యాభ్యాసం గురించి రాయండి ?
**iii.** అంతర్జాతీయ స్థాయిలో మల్లేశ్వరి నెలకొల్పిన రికార్డులను తెల్పండి ?

*********************

Code : 007

# EXAMINATION STRUCTURE FOR SUMMATIVE ASSESSMENT

## SECOND TERM (OCTOBER – MARCH 2011) – MARCH 2011

## CLASS IX: TELUGU

Time : 3 Hrs.

**The Question Paper will be divided into four sections :**

| | | | |
|---|---|---|---|
| **Section – A** | **:** | **Reading Comprehension** | **10 Marks** |
| **Section – B** | **:** | **Writing** | **18 Marks** |
| **Section – C** | **:** | **Grammar** | **17 Marks** |
| **Section – D** | **:** | **Literature & Non-detail** | **35 Marks** |

**Scheme of section and Weight age to content :**
**[including Non-detail text book]**

| SECTION | DETAILS OF TOPICS / SECTION | TYPES OF QUESTIONS | NO. OF QUESTIONS | MARKS |
|---|---|---|---|---|
| Section – A | Reading | M. C. Q.<br>Aparichita Gadyamsamu | 05 | 5 x 2 = 10<br><br>Total = 10 |
| Section – B | Writing | L. A.<br>Lekha Rachana<br>L. A.<br>Vyasa Rachana | 02 | 1 x 8 = 8<br><br>1 x 10 = 10<br>Total = 18 |
| Section – C | Grammar | M. C. Q.<br>1. Vyakarana Sutralu<br>2. Paryaya Padalu<br>3. Prakruti-Vikrutulu<br>4. Vyatireka Padalu<br>5. Jatiyaalu<br>6. Sametalu | 06 | 1 x 4 = 4<br>2 x 1 = 2<br>4 x ½ = 2<br>4 x ½ = 2<br>2 x 2 = 4<br>3 x 1 = 3<br>Total = 17 |
| Section – D | Literature<br>Telugu Text Book<br>& Non-detail | 1. L. A. Pedda Prasna Gadyamsam<br>2. S. A. Chinna Prasna Gadyamsam<br>3. M. C. Q. Sandarbhalu - Gadyam<br>4. L. A. Padyam-Pratipadardham<br>5. L. A. Pedda Prasna Padyamsam<br>6. M. C. Q. Sandarbhalu – Padyamsam<br>7. L. A. Pedda Prasna [Upavachakam] | 07 | 1 x 4 = 4<br>1 x 2 = 2<br>2 x 3 = 6<br>1 x 8 = 8<br>1 x 4 = 4<br>2 x 3 = 6<br>1 x 5 = 5<br>Total = 35 |

**Total : 80 Marks**